# వ్యాసుడితో వాదన

రచన :
"గోపరాజు"

★

—"అరే! రే! నిలు!! వా ఆఆయా ఆఆన్! ఆ అఅఅ...—"

"ఓ రేయ్ సుబ్బులూ! సుబ్బులూ!! ఓ సుబ్బులూ!!! ఏమిట్రా కలవరిస్తున్నావ్?" అని వెల్లికితల పడుకుని కలవరిస్తున్న సుబ్బారాయుణ్ణి వాళ్ళ ముత్తవ్వ ఒత్తిగిలపడుకోపెడుతోంటే—

ఉలికిపడి లేచి కూచున్నాడు సుబ్బారాయుడు.

"ఏమిరా నాయనా అలా అరిచావేమిటి పీడ కలేమైనా వచ్చిందా?"

"వ్యాసుణ్ణి పట్టుకుపోవాణ్ణే కాస్తలో తప్పి పోయినాడు!"

"వేదవ్యాసుడే? నిజంగా?"

"అవునే—" అని మళ్ళీ రగ్గు ముసుగేసుకొని మాటాడక నిద్రపోయినాడు.

సుబ్బారాయుడికి యం. యస్. సి. చదవడం ప్రారంభించింది మొదలు వ్యాసుడంటే మంట కాగిపోతోంది. కలవల్లో యింటికొచ్చినా అదే స్మరణ కంసుడికి కృష్ణస్మరణ మాదిరి. కలల్లో కూడా అదే స్మరణాయె. అదొక పిచ్చిగా తయారైనట్లు ఇతరు లనుకుంటున్నారుగాని, అతనికి మాత్రం నిజంగా మనసు చెడలా. కేవలం వేదవ్యాసుడనేవాడు భారత భాగవతాదులు వ్రాసి మోసగించాడని ద్వేషం అంతే.

ఏమైతేనేం. తదేక స్మరణ చేస్తున్నవాడికి విషయం ప్రత్యక్షమై తీరుతుంది.

వ్యాసుడికి తప్పింది కాదు. ఒకనాడు సాయంత్రం గోదావరి ఒడ్డున సుబ్బారాయుడికి వ్యాసుడు ప్రత్యక్షం.

ఏదో ఒక వరం ఇచ్చేసి తప్పించుకుందామని—

"అబ్బాయీ, నీకేమైనా కావలసిఉంటే అడుగు, ఊరికే నన్నెందుకట్లా స్మరిస్తావు—"

అసలు మొదట వ్యాసుడు కనబడితే ఏమో చేద్దామనుకున్నాడు గాని, మానవుడు సుబ్బారాయుడు కొంచెం చల్లబడి—

"అయితే నాకేం అక్కర్లేదు గాని మీతో యిష్టం వచ్చినంతసేపు నా కిష్టమైన విషయంమీద వాదించాలని ఉంది. ఇదే నావరం. తప్పించుకుంటే పెద్దమనిషి తరహాగాదు..." ఇంకేమేమో అందామనుకుంటున్నాడు...

"సరే, కానీ" అన్నాడు వ్యాసుడు.

"నీవు వ్రాసిన పురాణాలూ ఇతిహాసాలు అనబడే గ్రంథాల్లో, అన్నీ అసంభవాలూ, బూతులూ, ఉండడమే కాక, ధర్మరాజు ధార్మికుడని, దుర్యోధనుడు అధార్మికుడనీ, రాముడు మంచివాడనీ, రావణుడు చెడ్డవాడనీ వ్రాశావ్, ఎవ్వడైనా నమ్మాలనేనా నువ్వు వ్రాసింది? చేతిలో గంటం ఉంటే సరా? మరీ అంత అసంభవ విషయాలా? ఏ తండ్రైనా తన కొడుకును బాధ పెడతాడా! హిరణ్యకశిపుడట్లా చేసివుంటాడా?..."

"ఆగు, ఉపన్యాసమా, వాదనా నీకు కావాలిసింది"

"వాదనే లేవయ్యా..."

"వాదనైతే నీ ఆక్షేపణకాని, సందేహంకాని చెప్పు. వాదిస్తానన్నానుగాని, ఉపన్యాసం వింటాననలేదే నేను."

"నాకు సందేహంలేదు. ఆక్షేపణమాత్రం ఉంది"

"ఏమ్మని"

"నీవు వ్రాసినదంతా శుద్ధ అబద్ధమని"

"నేను వ్రాసినదంతా శుద్ధ సత్యమనే వాళ్లు కూడా అన్నారు".

"నువ్వు నా ఆక్షేపణకు సమాధానం చెప్పాలిగాని యితరుల అభిప్రాయాలని పేర్కొనడం గాదు నీ వరం"

"నీ ఆక్షేపణ చెప్పు మరి."

"చెప్పేనుగా!"

"నీవు చెప్పింది ఒక తీర్మానం— నేను వ్రాసింది అబద్ధమని నీ తీర్మానం. అది ఆక్షేపణెట్లా అవుతుంది?"

"మరి ఏమిటి ఆక్షేపణ అంటే?"

"ప్రతికూల తీర్మానానికి కారణం చూపిస్తే ఆక్షేపణ ఔతుంది.

"ఓహో అదా. సరే. నీవు చెప్పింది అబద్ధమనడానికి కారణమేమిటంటే నీవు వ్రాసిన విషయాలన్నీ అసంభవాలు కాబట్టి"

**కంట్రోల్సు ఉంటే...**

ఉత్పత్తిదారుకు సరసమైన ధరవచ్చును, వ్యాపారస్థునికి న్యాయమైన లాభాలు వచ్చును, మీకు సరియైన ధరలకు వస్తువులు దొరుకును.

# డ్రగ్స్ కంట్రోలు ఆర్డర్‌కు

## (మందుల కంట్రోలు ఉత్తరువుకు)

ఇది సారాంశము. దీనిని జాగ్రత్తగా చదివి. మీరు డబ్బు మిగుల్చుకోండి.

1. విదేశాలనుండి దిగుమతియైనవీ ఇండియాలోనే తయారైనవీ అయిన మందులు 1700 లకు ప్రత్యేక వెలలు నిర్ణయింపబడినవి. ఆయుర్వేద. యూనానీ మందులకు మాత్రం ఇట్టి నిర్ణయం జరుగలేదు. క్వైనైను (కొయినా) రకాల ఖరీదులు వాటి పంపకముగూడా వేరే స్కీము ప్రకారం ప్రకారం కంట్రోలు చేయబడుచున్నవి ఢిల్లీలోని సివిల్ లైనులోవున్న ప్రచురణల మేనేజరువద్దనుండిగాని ప్రభుత్వ ప్రచురణలు అమ్మడానికి అధికారమీయబడిన ఏ యేజెంటువద్దనుండిగాని. 9 అణాల వెలకు మీకు తపాలఖర్చులక్కరలేకుండా అకారాది సూచికతోకూడిన మందులపేర్లు వాటి నిర్ణీతవెలలుగల సంపూర్ణమైన జాబితా దొరుకగలదు. ఈ మందుల పట్టికలో చేర్చబడని ఏ మందుకైనా మీకు ఛార్జీ ఎక్కువ చేయబడినట్లు తోచినయెడల. అధికార్లకు రిపోర్టుచేయండి. కంట్రోల్సు ఉత్తర్వులోని షరతుల ననుసరించి అందుపై చర్య జరుపబడును

2. మందుల వ్యాపారస్థులందరూ లైసెన్సు పొందియుండవలెను. ఈప్రకటన దిగువ కనబరచబడిన గుర్తును, కంట్రోల్ ధరల జాబితాను ప్రాముఖ్యంగా కనబడేటట్లు షాపులలో ప్రదర్శింపవలెను. స్టాకులోవున్న మందులను కంట్రోలు ధరలకు అమ్మకపోయినా. అడిగితే నగదు రసీదు ఇవ్వకపోయినా. అట్టి వర్తకులకు ఆ నేరాలకు జరిమానా విధింపవచ్చును ఖయిదుశిక్ష వెయ్యవచ్చును. లైసెన్సు రద్దుచేయవచ్చును. స్టాకులోవున్న మందులను ప్రభుత్వం వశపరుచుకోవచ్చును.

3. మందులను అత్యంతాధికంగా స్టాకులు వుంచుకోవడము నేరమగును. కొండలపై ప్రదేశాలు కొన్నిట్లో నూటికి 5 చొప్పున ఎక్‌స్ట్రా (అదనపు) ఛార్జి చెయ్యవచ్చును. ఆక్ట్రాయి పన్నుగాని. టెర్మినల్ పన్నుగానివుంటే ఎక్‌స్ట్రాఛార్జి చెయ్యవచ్చును. కాని, ఈ ఎక్‌స్ట్రా ఛార్జీలు నగదు రసీదులో వేరే వ్రాసి చూపించవలసియుండును.

కంట్రోల్ వెలల జాబితాలోనే ఆయా ప్రదేశాల లైసెన్సింగ్ అధికారి ఎవరో తెలుపబడియుండును. వ్యాపారస్థులపై కంప్లెయింట్లుంటే అవి ఈ అధికారిపేర వ్రాయవలెను. ఈ ఉత్తర్వు అమలు జరపడంగురించి మొదటినుండి ప్రభుత్వం వారికి సలహా యిచ్చినవారిలో. వైద్యవృత్తిలోని ప్రతినిధులు. దిగుమతులు చేసేవారు. ఉత్పత్తిదార్లు. వ్యాపారస్థులుంగల డ్రగ్స్ కంట్రోల్ అడ్వయిజరీకమిటీ (మందుల కంట్రోలు సలహాసంఘము) ఉండెను అంటే. ప్రభుత్వంవారు చాలావరకు మందుల వ్యాపారవృత్తిగలవారి ఆలోచన ప్రకారమే నడిచారు

మందులు కొనేముందు, కంట్రోల్ ధరల జాబితాను చూడగోరండి. కంట్రోల్ ధరలకంటే హెచ్చుడబ్బు ఇవ్వకండి. న్యాయమైన కంప్లెయింట్లు దాఖలు చేయడానికి సంకోచించకండి. మీరు మందులు హెచ్చుస్టాకులు చేర్చి దాచుకోకండి.

**యదార్థ విషయాలు తెలుసుకోండి**

**మీ హక్కులను కోరండి.**

నూఢిల్లీలోని ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్ శాఖవారిచే ప్రకటింపబడినది.

AAA 1211 TG

“అవి అసంభవాలని నీకెట్లా తెలుసు?”

“నా జన్మలోగాని, చరిత్ర చదివినంతవరకుగాని, అటువంటివి జరగ్గా ఎక్కడా చూడలేదు”

“కాబట్టి, నీవంటి కూపస్థమండూకాల జన్మలోనూ, అవి చదివిన చరిత్రలలోనూ కనబడనివన్నీ అసంభవాలు అనేది నీ సిద్ధాంతము. ఈ ఉన్మత్త సిద్ధాంతం ప్రకారం, నేను వ్రాసినది అబద్ధమే.”

“లేకపోతే నీవేది వ్రాసినా అదిసంభవమనుకుని స్వీకరించమనడం నీ సిద్ధాంతమా?”

“నేను వ్రాసింది కాకపోతే ఇంకోడూ. ఎప్పటికైనా మన జన్మలో సాధ్యంకానివీ, అసంభవం కానివీ లోకంలో జరిగివుంటాయి, జరుగవచ్చును, అనే జ్ఞానం ఉంటే, ఇతరులు చెప్పినదాన్నిబట్టే జ్ఞానం వృద్ధగుతుంది? నన్ను కాదన్నా, నీవింకో ఏ తెల్లవాణ్ణో గురుభావంతో పూజించి వాడి మాటలు ప్రమాణాలుగా స్వీకరించి తీరతావు. అంతే కాని, స్వబుద్ధి మాత్రం ప్రమాణంగా వ్రేలాడే నీవంటి వాళ్లకు స్వబుద్ధివలనా లాభం ఉండదు, పరబుద్ధివలనా నాభం ఉండదు”

“అయితే నీవనేది, స్వబుద్ధి ప్రమాణం అనవసరమనియా?”

“పరబుద్ధి స్వబుద్ధులు రెండూ జోడించి ఉపయోగించాలి. పరబుద్ధి ఎప్పుడూ గ్రంథ ప్రసంగాది రూపంతో మనకు లభిస్తుంది”.

“దాన్ని స్వబుద్ధితో విమర్శించాలా? అక్కర్లేదా?

“విమర్శించాలి, అందులో అవసరానవసరవిషయ విభాగం చేసి అవసరం గ్రహించి, అనవసరం నిరాకరించడానికి”

“అదే నేననేదీనూ. అసంభవాలూ, అసాధ్యాలూ, అమానుషాలూ, అప్రత్యక్షాలూ—ఇటువంటివన్నీ అనవసరంగా భావించి పరిహరించడానికి స్వబుద్ధి ఉపయోగించాలనేది. ఇప్పటికైనా నా మార్గానికే వచ్చావా?”

“హారి పిచ్చికుంకా! నేననేది దాని కచ్చగా వ్యతిరేకం. నీస్వబుద్ధికి ఏది సంభవమో, సాధ్యమో, మానుషమో, ప్రత్యక్షమో, అదే చాలుననుకుంటే, నువ్వు పెంచే కుక్కకు ఎంత జ్ఞానం ఉంటుందో అంతే నీకూనిలుస్తుంది. అలాకాకపోతే సామాన్యంగాకనబడేది అనవసర విషయంగానిరాకరించి అసాధారణ విషయాలే గ్రహించాలి. ఏ పుస్తకం చదివినా వ్రాసేవాళ్లుకూడా, అందరికీ తెలిసిన సాధారణ విషయాలు, పిత్తడం, చీదడం, ఇవి వ్రాతలో చెప్పరు. వైద్యంలో తప్ప, అక్కడ ఆ సందర్భంలో అవి అసాధారణ రూపం తీసుకుంటాయి. కాబట్టి, ఎవడు స్వీయచరిత్ర వ్రాసుకున్నా, సాధారణ విషయాలు మానేసి, సాధ్యమైనంతవరకు ఇతర సాధ్యం కానటువంటివి తనకు సాధ్యరములైనాయని చూపించ ప్రయత్నిస్తాడు, ప్రత్యేకతకోసం. కాబట్టి వ్రాస్తే నిజంగా, సామాన్య మానవునికి అపంభవాలూ,— కాని ఒకప్పుడైనా సంభవాలూ—అయిన విషయాలు వ్రాసివుంచితే, నీవంటి కూపస్థాలకు పనికిరాకపోయినా, ప్రకృతి వైచిత్ర్యం ఒప్పుకునేవాళ్లు చాలా నేర్చుకుంటారు. కాబట్టి స్వబుద్ధితో అసంభవాది విషయాలే అత్యవసరంగా గ్రహించి సామాన్య విషయాలు (వ్రాసేవాడొకవేళ వ్రాస్తే) నిరాకరించాలి—అందుకేగాని స్వబుద్ధి, ఎక్కడున్నావే పేడకడీ అంటే నీవు వేసినచోటనే ఉన్నానన్నట్లు, ఎన్ని గ్రంథాలు చదివినా అంధకారంలో నిలిచిపోవడానికి గాదు—”.

“అయితే...”

“ఆగు, కాబట్టి, అసంభవములు అనేది నా వ్రాతలు అబద్ధాలనడానికి హేతువుకాదు.” “అవి ఒకప్పుడైనా సంభవించాయని ఎట్లానమ్మేది.”

“నమ్మడానికి ఎట్లా ఏమిటి, ఎట్లాగో తెలిసే అది నమ్మకం ఎట్లా అవుతుంది. ముందు నమ్మితేనే ఏమన్నా లాభం. కాకపోతే, నేను వ్రాసిన విషయాలు ఎట్లా అబద్ధాలోచెప్పు చాతేతేం. నమ్మితే నమ్ము, లేకపోతే లేదు. కూపస్థమండూకపు బుద్ధి మాత్రం, అపాయకరం.

“అది అట్లా వుంచు, రాముడిదీ, యుధిష్ఠిరుడిదీ ధర్మమని ఎట్లా అంటావు?”

“అసలు రాముడెవరు? యుధిష్ఠిరుడెవరు?”

“నీవు వ్రాసిన భారతంలో లేరటయ్యా!”

“అంతే, అటువంటి వాళ్ళుంటూ ఒకరున్నారనే జ్ఞానానికి నా వ్రాతలేగదా ప్రమాణం?”

“అవును, అయితే?”

“అందులో వాళ్ళే ధర్మాత్ములన్నాను అక్కడెందుకు సందేహం?”

“ఏం, నీవు వ్రాసిందల్లా సిద్ధాంతమని ఒప్పుకోలా యేమిటి”

“ఒప్పుకోకపోతే, వాళ్ళు అధార్మికులెట్లా అయివారో చెప్పు. అసలు ధర్మమంటే ఏమిటో